# కనుల పండుగగా జరిగిన ఉత్తర టెక్సస్ తెలుగు సంఘం (టాంటెక్స్)

# నెల నెలా తెలుగు వెన్నెల 11వ వార్షికోత్సవం వేడుకలు

జూలై 15, 2018 డాలస్, టెక్సస్

ఉత్తర టెక్సస్ తెలుగు సంఘం (టాంటెక్స్) "నెల నెలా తెలుగు వెన్నెల" తెలుగు సాహిత్య వేదిక 11వ వార్షికోత్సవం విశిష్ఠ అతిధుల సమక్షంలో అశేష అభిమానుల మధ్య స్థానిక ఫార్మర్స్ బ్రాంచ్ సెయింట్ మేరీస్ మలంకర చర్చి ఆడిటోరియం లో, అధిక సంఖ్యలో పాల్గొన్న డాలస్ ప్రాంతీయ తెలుగు భాషాభిమానుల ఆదరాభిమానాలు చూరగొంటూ, అత్యంత వైభవంగా జరిగాయి. ప్రవాసంలో నిరాటంకంగా 132 నెలల పాటు సాహితీ వేత్తల నడుమ సాహిత్య సదస్సులు నిర్వహించటం ఈ సంస్థ విశేషం. మధ్యాహ్నం ప్రారంభమైన సాహిత్య వేదిక వార్షికోత్సవం శీలం కృష్ణవేణి అధ్యక్షతన మరియు సమన్వయకర్త వీర్నపు చినసత్యంగారి ఆధ్వర్యంలో నిర్వహించబడినది.

భారతదేశం నుండి వచ్చిన ముఖ్య అతిథులు, డాలస్ లోని తెలుగు భాషాభిమానులు, సాహితీ ప్రియులు జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైంది.కార్యక్రమంలో ముందుగా సాహిత్య వేదిక సమన్వయకర్త వీర్నపు చినసత్యం గారు 2018 సంవత్సరంలో జరిగిన సాహిత్య కార్యక్రమాల గురించి మాట్లాడారు. డా సుధ కలవగుంట గారి లాస్య సుధ అకాడమీ విద్యార్థులైన శ్రావణి,హాసిని, బృంద, రుషిత, శ్రావ్య, సిరి, శ్రీనిధి, ఇషా కె, వినిష, ధాత్రిశ్రీ ప్రార్థనా గీతం ఆలపించారు. విశిష్ఠ అతిథి ఎన్.ఎస్.మూర్తిగారు "అనువాద కథలు" అంశం మీద తను స్వయంగా తర్జుమా చేసిన కొన్ని కథలు వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రసంగించారు. విశ్వపతి టీ.వీ.ఆర్.కె.మూర్తిగారు "అన్నమయ్య సాహిత్యంలో సాంఘిక సమానత్వం" అంశం మీద ప్రసంగించడం సాక్షాత్తూ నందకాంశ సంభూతుడూ శ్రీ వెంకటేశ్వర స్వామివారి ప్రియ భక్తుడైన శ్రీ అన్నమాచార్యుల వారి కీర్తనల గురించి మాట్లాడటం ఆ శ్రీ స్వామి వారి అనుగ్రహంగా భావిస్తున్నాను అని తెలియజేశారు. ప్రముఖ వెంట్రిలోక్విస్ట్ సంతోష్ గారు తన అద్భుతమైన ప్రదర్శనతో అందరిని ఆనందడోలికల్లో ముంచెత్తారు.సత్కళాభారతి సత్యనారాయణగారు "కళలు-సంస్కృతి" గురించి మాట్లాడారు. నెలనెలా తెలుగు వెన్నెల స్థాపకులను, ఇప్పటి దాకా ప్రతి సంవత్సరం సాహిత్య వేదిక నిర్వహించిన సమన్వయకర్తలను ఉత్తర టెక్సస్ తెలుగు సంఘం ఘనంగా సత్కరించింది. ప్రభల అంజలి, కాకర్ల దీపిక, ప్రభల ఆరతి వాగ్గేయకార వైభవం తెలుపుతూ ఆలపించారు. డా.వైజర్సు బాలసుబ్రహ్మణ్యంగారు "సంగీత సాహిత్య సమన్వయం" అంశం మీద ప్రసంగించారు. ముత్తేవి రవీంద్రనాథ్ గారు "తెలుగు సంస్కృతి - ఒక పరిచయం" అంశం మీద ప్రసంగించారు.

టాంటెక్స్ అధ్యక్షులు శీలం కృష్ణవేణిగారు తమ సందేశాన్ని సభకు వినిపించారు. ప్రఖ్యాత తెలుగు రచయిత శ్రీచిలకమర్తి గారు రచించిన "గయ్యాళి గంగమ్మ" హాస్య నాటికను ప్రభల శ్రీనివాస్ గారి దర్శకత్వంలో నటీనటులు ఇంగువ లావణ్య,తడిమేటి కళ్యాణి, గోలేటి శ్రీరాం చక్కగా ప్రదర్శించారు. వీర్నపు చినసత్యంగారు సాహిత్య వేదిక అధ్యక్షుల సందేశాన్ని సభకు వినిపించారు.

డా. నందమూరి లక్ష్మీ పార్వతిగారు ఎన్.టీ.ఆర్ జీవిత చరిత్ర అయిన "ఎదురులేని మనిషి" పుస్తక ఆవిష్కరణ గావించారు. పిదప "సంస్కృతంలో చమత్కారాలు" అంశం మీద ప్రసంగించారు. ప్రముఖ నృత్య దర్శకులు డా.హలీం ఖాన్ ఆవుల కళ్యాణిగారి అభినయ కూచిపూడి డాన్స్ అకాడెమీ కళాకారులు మేకల నైషా, ఆవుల అభినయ్, కోలి శ్రీవల్లి, కొండల నమ్రత,కొండల అంపిక, నల్ల సమీక్ష, కర్ర దీపణ, వెలగ మహిత, గూడ అనీక, మంతెన రాధిక, కొండబోయిన శృతితో కలిసి తెలుగు భాష చరిత్ర విశేషాలను తెలుపుతూ "తెలుగు ప్రస్థానం" అనే నృత్య రూపకాన్ని ప్రదర్శించారు.

విచ్చేసిన సాహితీ ప్రముఖులందరిని ఉత్తర టెక్సాస్ తెలుగు సంఘం (టాంటెక్స్) అధ్యక్షులు శీలం కృష్ణవేణి, ఉత్తరాధ్యక్షులు వీర్నపు చినసత్యం మరియు కార్యవర్గ బృందం, పాలకమండలి అధిపతి కన్నెగంటి చంద్ర మరియు బృందం పాల్గొని పుష్ప గుచ్ఛం , దుశ్శాలువ మరియు జ్ఞాపికలతో ప్రేక్షకుల కరతాళ ధ్వనుల మధ్య సన్మానించారు. తెలుగు భాష అభివృద్ధిని ఎల్లవేళలా ప్రోత్సహిస్తూ , ఈ 11 వ సాహిత్య వేదిక వార్షికోత్సవానికి తమవంతు ధన సహాయం అందించిన పోషక దాతలను అభినందిస్తూ, సంస్థ వారిని జ్ఞాపికలతో సన్మానించినది.

ప్రసార మాధ్యమాలైన ఫన్ ఏషియా, టీవీ9, టివి5 , టి.ఎన్.ఐ, తెలుగు టైమ్స్ లకు కృతజ్ఞతాపూర్వక అభివందనములు తెలియజేశారు. ఎంతో కృషి, సమయం వెచ్చించిన టాంటెక్స్ సాహిత్య వేదిక కమిటీ, కార్యవర్గ సభ్యులకు మరియు వివిధ కమిటీ సభ్యులకు, స్వచ్ఛంద కార్యకర్తలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

కార్యక్రమంలోని ఛాయాచిత్రాలను ఈ క్రింది లంకెలో చూడవచ్చును.

https://tantex.smugmug.com/2018-Events/Sahitya-Vedika/NNTV-11th-Anniversary-07152018/